# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 20 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


## అన్నదాతల ఆక్రందన ప్రభుత్వానికి పట్టదా..

✻ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** శుక్రవారం సాయంత్రం వీచిన భారీ ఈదురుగాలులకు, కురిసిన వడగండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ముత్యంపేట గ్రామంలో నష్టపోయిన రైతులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోయామని ఆందోళన చెందుతున్నారని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా రుణమాఫీ చేయలేదని, కనీసం పంట నష్టపరిహారమైన ఇచ్చి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించి పంటల భీమా చేయకుడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందని, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణికి రైతులు బలవుతున్నారని అన్నారు. జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్‌తో ఫోన్‌లో మాట్లాడి సర్వే చేపట్టి నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆది రెడ్డి, నగేష్, రమేష్, గంగారాం, తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

✻ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డి
✻ ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
✻ తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** యాసంగి పంట కొనుగోలు రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్. చౌహాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల ఇంచార్జీ ఆర్డీవో రాధాబాయితో కలిసి ఇల్లంతకుంట తహశీల్దార్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండింది దన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులకు ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, అధికారులు కిషోర్, మిషన్ భగీరథ అధికారులు జానకి, శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి ,డిఎం పాల్గొన్నారు.

## సన్న బియ్యంపై ప్రజల సానుకూల స్పందన

✻ లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం రామగుండం నగరపాలక 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీలో పి.ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఎ.స్వరూపలు కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవల పంపిణీ చేసిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌లు భోజనం చేశారు. ఇక నుంచి లబ్ధిదారులు అందరికి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదల కలలను నిజం చేస్తున్నామ న్నారు. దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసీల్దారు శ్రీపాద ఈశ్వర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులతో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ భూమి హ క్కుల భద్రతకు ,భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాలను రైతులకు అందజేయవలసిందిగా అదేవిధంగా 21 సోమవారం మ ధ్యాహ్నం 12 గంటలకు మండల కేం ద్రంలోని రైతు వేదిక యందు కొత్తగా ఏర్పాటు అయిన రెవెన్యూ చట్టం ,భూ భారతిపై రైతులం దరికీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అవగాహన సదస్సుకు రైతులందరూ హాజరయ్యే విధంగా ఆ యాగ్రామాలలో దప్పు చాటింపు చేయించాలని కార్యదర్శులకు సూచించారు.

## భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా

✻ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం(భూమి హక్కుల రికార్డు చట్టం2025) పై శనివారం హుజురాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకుమాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాల ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహశీల్దార్ పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూ భారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారనిదీని వల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూ భారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, తహశీల్దార్ కనుకయ్య, రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని చిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘ చైర్మన్ నేరేళ్ల మోహన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య శనివారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సహకార సంఘం అధికారి శ్రీనివాస్, ఏఈవో వంశీ, సిఈవో కొత్తపల్లి రవితేజ, రైతులు తదితరులు ఉన్నారు.



## ఎంజెపిఆర్ డిగ్రీ కళాశాలలో నూతన ప్రవేశాలు

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ(పురుషుల) డిగ్రీ కళాశాలలో 2025–26 సంవత్సరానికి నూతన ప్రవేశాలను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎలగొండ రాధాకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్‌డిసి కాలేజిలో అడ్మిషన్ పొందేందుకు ఇంటర్‌లో 40శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలని అలాగే గ్రామీణ ప్రాంత తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లు 1.5 లక్షలు, పట్టణ ప్రాంత పేరెంట్స్ ఆదాయం రూ.లు రెండు లక్షలలోపు ఉండాలని తెలిపారు. ఎలాంటి ఎంట్రన్స్ లేకుండా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. బిఏ. బికాం, బిఎస్సీ కోర్సులలో ప్రవేశాలుంటాయని చెప్పారు. అర్హత, అనుభవం కలిగిన లెక్చరర్లచే నాణ్యమైన విద్యా భోధన, విశాలమైన గ్రంథాలయం, ప్రయోగశాలలు, ప్రొజెక్టర్‌తో సాంకేతిక విద్యాబోధన ఉంటుందని ప్రిన్సిపాల్ రాధాకిషన్ తెలిపారు. ప్రత్యేక క్రీడా కార్యక్రమాల ద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థులను జాతీయ పోటీలకు సన్నద్ధత చేయడం, నూరు శాతం ఉచిత నాణ్యమైన విద్య, భోజనం అందించడం ఉంటుందని పేర్కొన్నారు. ప్రవేశాలకు కళాశాల అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకై కళాశాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ రాధాకిషన్ తెలిపారు.

## అర్హులైన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింపజేయాలి

టియూడబ్ల్యూజే ఐజెయు కార్యవర్గ సభ్యులకు ఎంపిడివో సన్మానం



**ప్రజాపక్షం/శంకరపట్నం :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన జర్నలిస్టులకు ఉపాధి అవకాశంగా వర్తింపజేయాలని టియుడబ్ల్యూజే (ఐజెయు) సంఘం అధ్య క్షుడు జక్కోజు రమేష్ ఆధ్వర్యంలో ఎంపిడివో కృష్ణ ప్రసాద్‌కు సంఘ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఎంపిడివో మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాస్ పథకంలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన టీయుడబ్ల్యూజే (ఐజెయు) శంకరపట్నం మండల కార్యవర్గ సభ్యులను ఎంపిడివో సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెంట్ రాఘవేందర్‌రావు, శం కరపట్నం మండల టియుడబ్ల్యూజే ఐజెయు ఉపాధ్యక్షులు బుర్ర సత్యనారాయణ, గొట్టి అర్జున్, ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్, సలహాదారు మేడిశెట్టి భూమయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## చేతిపంపుకు మరమ్మతులు చేయాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామాల్లో తాగునీటి కష్టాలను తీర్చేందుకు చేతిపంపులు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ మాత్రం గాలికొదిలేశారు. చేతి పంపులు చెడిపోయినప్పటికీ వాటికి మరమ్మతులు మాత్రం చేపట్టడం లేదు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో చేతిపంపు చెడిపోయి సుమారుగా పది రోజులు కావస్తున్న చేతి పంపు కి మరమ్మతులు చేపట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.అసలే వేసవికాల సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటున్న చేతిపంపులకు బాగోగులను పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెడిపోయిన చేతి పంపులకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యుదాఘాతంతో మేక మృతి



**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్‌షాక్‌తో మేక మృతి చెందిన ఘటన శనివారం ముత్తారం మండలంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హరిపురంకు చెందిన ఎగుర్ల రాజు కు చెందిన మే కలు దర్యాపూర్ శివారులో మేపుతూ ఉండగా ట్రాన్స్ఫార్మర్ వద్ద మేక కు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతిచెందిన మేక దాదాపు 15,000లు ఉంటుందని బాధితుడు తెలిపారు. విద్యుత్ అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బాధితుడు రాజు కోరుతున్నారు.

# స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చాలి

* హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** హుజురాబాద్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. శనివారం హుజు రాబాద్‌లోని సాయి రూప గార్డెన్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో మాట్లాడారు. హుజు రాబాద్‌లోని 30 వార్డులను అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా స్వచ్ఛ హుజురాబాద్ కోసం సహకరించాలని అన్నారు. చెత్తను సాధ్యమైనంత వరకు బయట వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అప్పగించి తమ పరిసరాలతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరి ష్కరించాలని అన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థుల సైన్స్ స్క్వేర్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు కిషన్ రావు, అనిత, ఫైర్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌తో మానవ మనుగడకు ముప్పు



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** ప్లాస్టిక్‌ను ప్రజలు ఉపయోగించడం వల్ల అనేక అనారోగ్య పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని, గ్రామస్తులు శాశ్వతంగా నిషేధించాలని చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిని కోరారు. ప్లాస్టిక్ మానవ మనుగడకే ముప్పు కలుగజేస్తుందన్నారు. వాడవాడలా వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి చెప్పారు. ప్లాస్టిక్ నిషేధిత వస్తువులను వినియోగించరాదని ప్రజలకు సూచనలు చేశారు. కాగా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఒక శునకం చిన్న పిల్లలకు జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో కుక్క ప్లాస్టిక్ డబ్బాలో తల దూర్చడంతో శ్వాస అందక, దారి కనిపించక, నీరు ఆహారం లేకుండా చక్కర్లు కొట్టడంతో గమనిచిన కార్యదర్శి గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి లింగయ్య, కారోబార్ బింగి గణేష్, రోహిత్, ఆశ వర్కర్ శనిగరపు సుగుణ, ఫీల్డ్ అసిస్టెంట్ సాంబరాజు, బెజ్జంకి కరుణ, సహాయంతో శునకం తలలో ఇరుక్కున్న ప్లాస్టిక్ డబ్బాను తొలగించి మానవత్వం చాటుకున్నారు.

# టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ యాప్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీచే రూపొందించిన ఆన్‌లైన్ క్లాసెస్‌కు సంబంధించిన విన్నర్స్ ఆన్‌లైన్ ఆప్‌ను అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించినట్లు డాక్టర్ ప్రసన్న హరికృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం కరీంనగర్ మీడియా సమావేశంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఈ విన్నర్స్ ఆన్‌లైన్ ఆప్ రాష్ట్రస్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా వినిసద్వినియోగపరుచుకోవాలన్నారు. అదే విధంగా అభ్యర్థుల సందేహాలకు సబ్జెక్ట్ నిపుణులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ యా ప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ఎన్నిసార్లయినా , ఎక్కడి నుంచైనా క్లాసులు వినొచ్చని తెలిపారు.తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నిరు ద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీం ప్రసన్నహరికృష్ణసభ్యులు, టెట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని ప్రభుత్వం



**ప్రజాపక్షం/ముత్తారం :** శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు.పేదింటి యువతుల వివాహానికి కళ్యాణ లక్ష్మి పథకంలో ఒక లక్ష 116 రూపాయలతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని మహిళలకు నెలకు పాటు 2500 వారి ఖాతా ల్లో నగదును జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని ఇంత వరకు అమలు కాలేదన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

\- సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఐకెపి ఎపిఎం పద్మ కోరారు. శనివారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావుతో కలిసి ఏపీఎం పద్మ ప్రారంభించారు. సింగిల్ విండ చైర్మన్ యాదగిరిరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ఐకెపి ఎపిఎం పద్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మ, ఐకెపి సిబ్బందితోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/గంగాధర :** ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలంలోని ముప్పిడిపల్లి, కోట్ల నరసింహుల పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఎఎంసి చైర్మన్ కొత్తూరి మహేష్



**ప్రజాపక్షం/చొప్పదండి :** ఆరుగాలం పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ రైతులకు సూచించారు. మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఐకెపి సెంటర్, డిసి ఎంఎస్ (నాబార్డు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా ప్రజా ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొలపూరి శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మి నారాయణ, ఓదెలు, గుమ్లాపూర్ ఎఫ్‌పివో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఐకెపి సెంటర్ ఇంచార్జి లక్ష్మ ణ్ రఘుపతి రెడ్డి, కొలాపూరి హన్మంతు, లింగాల నందు, మండల మల్లేశం, బి.రాజశేఖర్, కర్ణాకర్ తదితరులున్నారు.

## నిధుల మంజూరు పట్ల హర్షం



**ప్రజాపక్షం/చొప్పదండి** చొప్పదండి మున్సిపాలిటీతో పాటు మం డలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎస్‌డిఎఫ్, డిఎంఎస్‌ఫ్‌టి నిధులద్వారా రూ.1.50 కోట్లు స్థానిక ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతగా మండల కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ 1.50 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో రన్ ఫర్ జీసస్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఇంటర్ డి నామినేషన్ పోస్టల్ ఫెలోషిప్ సహకారంతో పాస్టర్స్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖనిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాన చౌరస్తా నుంచి నగరపాలక కార్యాలయం వరకు చేపట్టిన ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పాల్గొన్నారు. సేవా దృక్పథం పెంపొందించడమే జీసస్ బోధన అని, జీసస్ ప్రవచనాలు చాలా పవిత్రమైనవని, సేవా నిరతిని, త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు జీసస్ అన్నారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సేవకే తాను కట్టుబడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులతోపాటు మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కస్తూర్బా హాస్టల్ సందర్శించిన ఎంఇఒ



**ప్రజాపక్షం/ముత్తారం :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను శనివారం ఎంఈఓ హరి ప్రసాద్ సందర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో ఆర్థిక సంవత్సరంలో ఆన్లైన్ లో నమో దు చేసిన పాఠశాలలో మెయింటెనెన్స్ తరగతి గదులు అదేవిధంగా అటెండెన్స్ విద్యార్థుల సంఖ్య తీసుకున్న వివిధ రకాలైన పనుల గురించి ఆన్లైన్ చేసిన విధంగా ఉందా లేకపోతే ఏమైనా తప్పులు దొర్లాయ అనే అంశాలపై డైట్ కాలేజ్ కి సంబంధించిన బిఈడి విద్యార్థులచే థర్డ్ పార్టీ వెరిఫికేషన్ చేసి జిల్లాకు నివేదిక ఇవ్వనున్న యుడైస్ వెరిఫికేషన్ చేశారు. అనంతరం స్టూడెంట్ పిల్లలతో కలిసి పాఠశాలలో భోజనం చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు ఇంగ్లీష్, మ్యాథ్స్ స్కిల్స్(నైపుణ్యం) ఏ విధంగా డెవలప్ చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న తోపాటు అధ్యాప కులు ఉన్నారు.

# స్వశక్తి మహిళలకు స్కూల్ యూనిఫామ్ క్లాత్ అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల యూనిఫాం తయారీ(బట్టలు కుట్టేందుకు) స్వశక్తి సంఘాలకు చెందిన లేడీస్ టైలర్ వారికి శనివారం ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద యూనిఫామ్ సంబంధించిన క్లాత్ ను అందజేశారు. ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జూన్ 12 తారీకున పాఠశాలలు పున ప్రారంభించే సమయానికి ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల బట్టల యూనిఫాంలు అందించడమే లక్ష్యంగా మహిళలు బట్టలు కుట్టి విద్యార్థులకు ఇవ్వనున్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కచ్చితమైన కొలతలతోనే యూనిఫాం అందించాలని,ప్రతి విద్యార్థి కొలతల ప్రకారమే బట్టలు కుట్టి ఇవ్వాలని లేడీస్ టైలర్ వారికి ఎంఈఓ తెలిపినట్లు తెలిసింది.

# కార్పొరేట్ కళాశాల స్కీమ్ కింద ఆన్‌లైన్ నమోదు

ఏప్రిల్ 30 లోపు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేయాలి

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : 2025–26 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 30 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.2025–26 విద్యా సంవత్సరమునకు కార్పొరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధన లో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటెటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈపాస్ వెబ్ సైట్ (https://telanganaepass.cgg.gov.in) ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 30 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ ధృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్ , డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, (ఇంటర్మీడియట్ రిజల్ట్ లో కళాశాల ఉత్తీర్ణతా 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణతా కలిగి ఉండాలి), ఐ.ఐ.టి/జె.ఇ.ఇ./ఎ.ఇ.ఇ.ఇ.ఇ/యం.సెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు ( సీనియారిటి వివరాలు), కళాశాల యొక్క ల్యాబ్ , లైబ్రరీ వివరాలను జతచేసి మే 1 సాయంత్రం 5 గంటల లోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ కోరారు. శనివారం గోదావరిఖని క్యాంపు కార్యాలయంలో అంతర్గాం, పాలకుర్తి మండలాల పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. సన్న బియ్యం పంపిణీ గురించి ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటిని తన దృష్టికి తీసుకవచ్చి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అంతర్గాం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు పెండ్రు హన్మాన్‌రెడ్డి, ముక్కెర శ్రీనివాస్, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ నిర్లక్ష్యం వల్లే 'ఎల్లంపల్లి' నీటికి నోచుకోలేదు!



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ వద్ద ఎల్లంపల్లిరామగుండం ఎత్తిపోతల పథకా న్ని సకాలంలో పూర్తి చేయకపోవడం వల్లనే ఇక్కడి రైతాంగం సాగునీటికి నోచుకోలేదని, ఈ నిర్లక్ష్యం బిఆర్ఎస్ పాలకులదేనని రామగుండం ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం అన్నారు. శనివారం అంతర్గాం మండల కేంద్రంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ, తాము ఎత్తిపోతలు పూర్తి చేయడం వల్లనే నేడు నీరు అందుతుందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చెప్పడం సిగ్గుచేటన్నారు. స్థానిక పంట పొలాలకు ఎల్లంపల్లి నీటిని ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ నాయకుడిగా మక్కన్‌సింగ్ పాదయాత్ర చేపట్టారని, ఎమ్మెల్యేగా గెలిచాక ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి నేడు నీరు అందిస్తున్నారన్నారు. అత్యవసరంగా 9 రోజుల్లో సబ్ స్టేషన్ నిర్మించి విద్యుత్తు సరఫరా అందేలా చేశారని, గుత్తేదారుకు రావాల్సిన బకాయి డబ్బులు ఇప్పించారని ఈ పనులను ఎమ్మెల్యేగా ఉన్నపుడు చందర్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతులు, ప్రజలను తప్పుదోవ పట్టించే పనులను మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ మడ్డి తిరుపతిగౌడ్, నాయకులు ఆవుల గోపాల్‌యాదవ్, సంకటి సుధాకర్, తమ్మనవేణి కొమురయ్య, పూదరి సత్తయ్యగౌడ్, జూల లింగయ్య, జి.నాగరాజు, ఒల్లెపు స్వామి, బరుపటి శ్రీనివాస్, బోడకుంట సంతోష్, మేడి ఓదేలు పాల్గొన్నారు.

# సింగరేణి స్కూల్‌లో సి.బి.ఎస్.ఇ. బోధనకు అనుమతి

ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖనిలోని రామగుండం2 ఏరియా సెక్టార్3 సింగరేణి హైస్కూల్‌లో సి.బి.ఎస్.ఈ. బోధనకు అనుమతి మంజూరైంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు అనుమతికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని జారీ చేసినట్లు సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ ఏడాది నుంచి 1 నుంచి 8వ తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. సింగరేణి విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో ఏడాది క్రితం సంస్థ ఛైర్మన్ బలరామ్ సి.బి.ఎస్.ఈ. వారిని సంప్రదించారు. బోధనకు అవసరమైన తరగతి గదులతోపాటు ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, అన్ని సౌకర్యాలు, వసతులు ఉన్నాయని, తగిన అర్హత గల బోధనా సిబ్బంది ఉన్నారని, సింగరేణి కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించాలని కోరారు.



# ఏప్రిల్ 24న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని నిరుద్యోగ యువ కులకు శ్రీరామ లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రి ల్ 24న గురువారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ పెద్దపల్లి లో సంస్థలో 12 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టు లకు ( పురుషులు , స్త్రీలు), ఏదైనా డీగ్రీ లేదా ఎంబిఏ ఉత్తీర్ణత సా ధించిన వారు అర్హులని, వీరి వయస్సు 25, 30 లోపు, ఉండా ల ని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 24 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో Room No. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652 953759, 8985336947, నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# తప్పుడు దస్తావేజిలు సమర్పించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు

పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్యా

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తప్పుడు దస్తావేజిలు సమర్పించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్య శుక్రవారం తెలిపారు.పెద్దపల్లి భూంనగర్‌లోని సర్వే నెంబర్ 694 లో ఉన్న 309 చదరపు గజాల భూమి ఠాకూర్ శంకర్ సింగ్ 2009 లో కొనుగోలు చేశారని, ఆయన మరణం తర్వాత కూతురు ఠాకూర్ మధుమిత, తల్లి ఠాకూర్ శ్యామల తాము మాత్రమే హక్కుదారులమని తప్పుడు పత్రాలు చూపించి, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఉన్నట్లు మరిచి రిలిజ్ రైట్స్ డీడ్ పొందారని తెలిపారు. ఠాకూర్ శంకర్ సింగ్ కుమారుడు ఠాకూర్ అభిలాష్ సైతం అప్పటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబుతో కుమ్మక్కై అతని తల్లి శ్యామల చనిపోయినట్లుగా తప్పుడు డెత్ సర్టిఫికెట్ ను సృష్టించి సదరు భూమిని ఠాకూర్ సాయి సంతోష్ కు పెద్దపల్లి సబ్ రిజిస్టర్ ను తప్పుదోవ పట్టిస్తూ విక్రయించారని అన్నారు.ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించినందుకు గాను ఠాకూర్ శంకర్ సింగ్ కుమార్తె ఠాకూర్ మధుమిత ఏ1, భార్య ఠాకూర్ శ్యామల ఏ2, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఏ3, ఠాకూర్ సాయి సంతోష్ ఏ4, ప్రస్తుతం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కిషోర్ బాబు ఏ5 గా పోలీసులు ఐపిసి 420,409,464,467 సెక్షన్ల కింద ఎఫైర్ నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్యమకారులకిచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 2001 నుండి 2014 వరకు గల్లి నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు చేసిన ఉద్యమకారులకిచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ముత్తారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, మండల అధ్యక్షులు బండారి సుధాకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ఉద్యమకారునికి జిల్లా కేంద్రంలో 250గజాల ఇంటిస్థలం, పెన్షన్, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తదితర హామీలను అమలు చేయాలన్నారు. మల్యాల శంకర్, ఇందారపు లక్ష్మి , తూటి లక్ష్మ ణ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/చందుర్తి :** 27 న టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిం చను న్న భారీ బహిరంగ సభ కు మండలం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళాలని కోరుతూ టిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు శనివారం స్థానిక పెరిక కళ్యాణ మండ పంలో ఛలో వరంగల్ పోస్టర్‌ని ఆవిష్కరిం చా రు. మండలం నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల ప్రజా పరిషత్ కార్యలయంలో శనివారం రోజున ఈబీసీ, మైనార్టీ అభ్యర్థులకు మండల స్థాయి పరిశీలన కమిటీ మరియు బ్యాంక్ అధికారుల సమ క్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వాజిద్ మాట్లాడుతూ రెండు కేటగిరిలకు సంబంధించి మొత్తం 30 అప్లికేషన్స్ వచ్చాయని, ఇందులో ఈబీసీ 20, మైనార్టీ 10 మంది అభ్యర్థులు ఉన్నారని తెలి పారు. ఏ దశలోను మధ్యవర్తులను నమ్మొ ద్దని, రుణాలు ఇప్పిస్తామంటూ వచ్చే వారిని నమ్మి మోసపోవద్దని, అర్హుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉంటుందని సూచిం చారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాల సందర్శన..

- జాయింట్ సెక్రటరీ డాక్టర్‌శ్యాంప్రసాద్‌లాల్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటి కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆయన తరగతి గదుల వసతులు సక్ర మంగా ఉన్నాయోలేదో తెలుసుకున్నారు.అంతేకాకుండా విద్యా ర్థుల సంఖ్యను క్రమంగా పెంచాలని కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల ప్రభాకర్‌కు సూచించారు.ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య చాల తక్కువగా ఉందని మూడువందల పైచి లుకు సీట్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకో వాలని మండల పరిసర ప్రాంత విద్యార్థులు వినియోగిం చుకోవాలని కోరారు.ఎంతో పోరాడితే గాని కళాశాల మంజూరు కాలేదు అలాంటిది సంఖ్యాబలం పెంచాలని ఆదేశించారు.డిగ్రీలో విద్యార్థుల కోసం ఎనిమిది గ్రూప్ లు ఉన్నాయని 320 సీట్లు ఉన్నాయని ఖాళీలను బర్తీ చేయాలని తెలిపినట్లుగా సమాచారం. ఆయన వెంట డిగ్రి లెక్చరర్ ఆరుణ,హన్మంత్‌రెడ్డి,వార్డెన్ వెంకటేష్, స్టాఫ్ నర్స్‌చాముండేశ్వరి,కిరణ్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

## ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



కేకే మహేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఆర్థికంగా తెలంగాణ రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఇచ్చిన హామీ లను ఒక్కొక్కటి నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. పేద వాడికి పెద్దవాడికి తేడా లేకుండా సన్న బియ్యంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం కళ్లల్లో వెలుగులను చూస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు పది నెలల కాలంలోనే 46వేల ఉద్యోగాలు, విద్యార్థులకు డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి జాబ్ క్యాలెండర్ ప్రక టించి నిర్విఘ్నంగా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీ క్షలు నిర్వహించిందన్నారు. దావోస్ పర్యటనకు వెళ్లి 1లక్ష 86వేల కోట్ల పెట్టుబడులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చారన్నారు. స్కిల్ యూనివర్సిటి, మూసి ప్రక్షా ళన, అక్రమ లే అవుట్లను, భూ దందాలను అక్రమ ఇసుక రవాణాలపై చర్యలు తీసుకుంటుంటే అభద్రత భావంతో 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని ఎన్ని అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ 10ల క్షలు, పావలా వడ్డీ రుణాలు ఇస్తుందనే బాధను భరించ లేక బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై విష ప్రచారానికి తెర లేపుతుందని ప్రజలే గమనిస్తున్నారన్నారు. ఈ సమావే శంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్ప దండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, కల్లురి చందన, గడ్డం నర్సయ్య, కమలాకర్ రావు, గోనె ఎల్లప్ప, కుడి క్యాల రవి, నేరేళ్ల శ్రీకాంత్ గౌడ్, రాగుల జగన్, మధుకర్, కాసర్ల రాజు, దేవయ్య పాల్గొన్నారు.

## పాఠశాలల మూసివేత సరికాదు

- డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి లింగారెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రభుత్వ పాఠశాలల ను మూసివేసే విధానాన్ని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి హెచ్చరించారు. జగిత్యాలలోని డిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి నరేందర్ వార్షిక నివేదికను సమ ర్పి ంచారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యా రంగం క్షీణించినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేతకు ప్రయత్నించడం సరికాదన్నారు.విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే సాకుతో మండలానికి కేవలం ఐదు ప్రాథమిక పాఠశాలలు,మూడు ఉన్నత పాఠశాలలలు, మాత్రమే ఉండేలా విద్యా కమిషన్ చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి శ్యామ్ మాట్లాడారు. కార్యక్రమం లో రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ పి.ఈశ్వర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, సంపత్,గంగరాజ్, రజాక్, రాజేందర్,పద్మ, మండల కమిటీ సభ్యులు, డిటిఎఫ్ జగిత్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఈత సరదా విషాదంగా మారకూడదు

- పిల్లలను చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువ కులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చు కోవడానికి చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

## అన్నదాతలను ఆదుకుంటాం



**ప్రజాపక్షం/ ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం మద్దికుంట మొర్రాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, వ్యవసాయ మండల అధికారితో కలిసి పరిశీలిం చారు.పంట నష్టానికి పరిహారం ప్రభు త్వం నుండి తప్పకుండా ఇప్పిస్తామని మహే ందర్ రెడ్డి తెలిపారు. కలెక్టర్ ఫోన్ ద్వారా వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ వెం టనే పంట నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలిం చాలని మండల వ్యవసాయ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అ ధ్యక్షులు ఎస్సీ సెల్ బిసి సెల్ మండల అధ్య క్షులు జిల్లా నాయకులతో యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాలరావు తెలిపారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో శనివారం పశు వైద్య ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాలరావు ఆక స్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వాక్సినేషన్ కి సంబం ధించిన నియమాలను కచ్చితంగా పాటించాలని వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. పాడి పశువుల పెంపకదారులు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వినియోగించుకోవాలన్నారు. శు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ ,లివస్టాక్ అసిస్టెంట్ సంధ్య ,సహాయ సిబ్బంది నరసయ్య ,రవీందర్ ,నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సలామెద్దీన్ ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారు

- పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలాసలో పనిచేస్తూన్న మొహ మ్మద్ సలామెద్దీన్ స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనందరావు యల్లా అమర్నాథ్ రెడ్డి హాజరైనారు.అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సలామెద్దీన్ 29 ఏళ్ల సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దారని పాఠశాలలో మౌలిక వసతులకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గాయత్రి, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, డీసీఈబీ సెక్రెటరీ మురళీ మోహన్ చారి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గంగా నరసయ్య, మాజీ సర్పంచ్ నందయ్య, టి.పి.టి.ఎఫ్ నాయ కులు రమేష్, రామచంద్రం, డి.టి.ఎఫ్ నాయకులు నరేందర్, బయ లాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్, తిరుపతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ మరమ్మతులు పునరుద్ధరణ



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని శుక్రవారం కురిసిన అకాల వర్షంతో ఈదురుగాలులకు విద్యుత్ స్థంభాలు విరిగి నేలకొరగడంతో గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి వెంటనే విరిగిన స్థంభాలు తొలగించి నూతన స్థంభాలు వేయించి విద్యుత్ మరమ్మత్తులు పునరుద్దరించారు. వారి వెంట ఏఈ విష్ణు, సెస్ సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీలో పోషణ అభియాన్ కార్యక్రమం



**ప్రజాపక్షం / కోనరావుపేట :** అంగన్వాడీలో అందించే విలువైన పోషకాహారంతో గర్భిణీలకు బాలిం తలకు చిన్నారులకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సిడిపివో సౌందర్య అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ అభి యాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లా డుతూ పోషణ అభియాన్‌లో భాగంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత ఎంతో అవసరమని గర్భవతి నుండి మొదలుకుని రెండు సంవ త్సరాల పిల్లల వరకు ఈ దశ వ్యక్తిగత జీవితంలో అతి ముఖ్యమైనదని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా ఎంతో విలువైన పోషకహారాన్ని అందిస్తుందని, దానిని క్రమం తప్పకుండా అంగన్వాడీ సెంటర్‌కు వచ్చే గర్భిణీలు బాలింతలు తీసుకోవాలని ముర్రు పాలతో తల్లికి బిడ్డకు క్షేమంగా ఉంటారని అన్నారు. అలాగే గర్భవతులు, బాలింతలు తీసుకునే జాగ్రత్తలు తీసుకునే పోషకాహారం గురించి అవగాహన కల్పించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమం ఆరు నెలలు నిండినపి ల్లలకు అన్న ప్రసాన కార్యక్రమం, అంగన్వాడీ స్కూల్‌కు వచ్చే పిల్లలకు ప్రీ స్కూల్ మేళా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్ష్మి , ఎంపి డివో శంకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు గంగాలక్ష్మి , కనుకమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ మేర్సి, సువర్ణ, అంగ న్వాడీ టీచర్లు నర్మదా, పద్మ, అరుణ, మణెమ్మ, హసీ నా, లక్ష్మి , ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధులకు రక్తనమునా ఉచిత పరీక్షలు

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని వృద్దుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వృద్దులకు రక్త నమూనా ఉచిత పరీక్షల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వృద్దుల సంక్షేమ సంఘం వన మాల ప్రసాద్ లాబ్ టెక్నిషియన్ ఆధ్వర్యంలో రక్త నమూనా ఉచిత పరీక్షలు చేసిన అనంతరం పత్రాలను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతులమీదుగా పత్రాలను అందజేశారు. వృద్దుల సంక్షేమ సంఘం కమిటీ చేపడుతున్న అనేక ఉచిత సేవల కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో సందర్శించి డీఎస్సీ పరీక్షలకు సిద్దమవుతున్న విద్యార్థులను కలిసి పోటీ పరీక్షలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కౌన్సిలర్లు అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రబాకర్, మాజీ జడ్పీటిసి ఆకుల లింగారెడ్డి, పెద్ద దేవయ్య, రాస భూమయ్య మహమ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్

**ప్రజాపక్షం/ మంచిర్యాల :** గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని నవ తరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడ్డాయని అన్నారు. ఈ చర్యతో నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లేదని స్పష్టంగా తెలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన అభ్యర్థులు అధిక సంఖ్యలో మంచి మార్కులు సాధించడం వంటి విషయాలు అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తోందని విమర్శించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అధికారంలోకి వచ్చాక అవే తప్పులను కొనసాగిస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదని, మరో ఐదు సంవత్సరాలు పూర్తయ్యాక ప్రజాక్షేత్రంలో నిరుద్యోగ యువత వారికి బుద్ధి చెబుతారని, గతంలోని పరిస్థితులను ముఖ్యమంత్రి మరచిపోవద్దని సూచించారు.

# పేదింటి పెళ్ళికి కాంగ్రెస్ చేయూత



**ప్రజాపక్షం/ కాసిపేట :** కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని మరోసారి నిరూపితమైంది. మండలంలోని ముత్యంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గురువాపూర్ గ్రామానికి చెందిన ఓ పేదింటి అమ్మాయి పెళ్లికి బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. ఆడపడుచు కానుకగా చీర, గాజులు, పసుపు కుంకుమ, రూ.20,116 నగదును అమ్మాయి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రత్నం ప్రదీప్ మాట్లాడుతూ గురువాపూర్ కు చెందిన పేదింటి అమ్మాయి పెళ్లి విషయం తన దృష్టికి రాగానే వెంటనే స్పందించామన్నారు. తన తోటి కార్యకర్తలతో జమ చేసిన డబ్బులను తమ వంతు సహాయంగా అందజేయడం జరిగిందని తెలిపారు. పేదింటి ఆడపడుచులకు ఎల్లవేళలా సహాయపడతామని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎంఎల్ఏ వినోద్ ప్రజలకు అన్ని రకాలుగా సహాయపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైదం రమేష్, దుగుట భార్గవ్, మెరుగు శ్రీను, పులుగం వెంకటేష్, కోట అరుణ్ కుమార్, సునీల్, అక్కల శేఖర్, తోడేటి ప్రశాంత్, దరవేణి రాజయ్య, రేషవేణి స్వామి, అక్కేపల్లి రాజేష్, గుండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ




**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని అల్ఫోర్స్ విద్యార్థులకు ప్రారంభం నుంచి నాణ్యతమైన విద్యనందించాలని వారికి అన్ని విసయాల పట్ల అవగాహన వచ్చే విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక రాహుల్‌నగర్ లోని ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్‌లో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకుముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు.తల్లిదండ్రులు సైతం పిల్లలకు నాణ్యతమైన విద్యతో పాటు ప్రోత్సాహంర్త అందిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన పెంపోందించాలని సూచించారు.పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదరిశంచినటువంటి పలు నాటికలు నృత్యాలు,ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు..



**ప్రజాపక్షం/ముధోల్ :** ఉన్నతాధికారులు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఇట్టి సదస్సులో వివిధ గ్రామాల నుండి ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,ప్రభుత్వం నుండి నిధులు ఎలా రానున్నాయో కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.ఇప్పటికే వివిధ శాఖల సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టామని ఎంపిడిఓ తెలిపారు.చేపట్టిన సర్వే లో భాగంగా ప్రభుత్వాదేశాలను గుణంగా లబ్ధిదారులను మూడు విభాగాలుగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.గూడులేని నిరుపేదలకు లబ్ధిచేకూర్చడం లో కమిటీ సభ్యులది కీలక పాత్ర ఉండనున్నట్లు తెలిపారు.ఇట్టి పథకం విజయవంతంగా సాగడానికి కమిటీ సభ్యులు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్,ఎస్సై సంజీవ్ కుమార్,మండలంలోని వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

**సదస్సులో ఆయా పార్టీల నాయకుల నిరసన..**

నిరుపేదలైన ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి గతంలో గ్రామ సభ తీర్మానంతో కమిటీలను ఏర్పాటు చేసి ఉన్నతాధికారులకు కమిటీ సభ్యుల నివేదికలను పంపించారు.ఉన్నతాధికారులు ఎంపిక చేసిన తుది కమిటి సభ్యుల పేర్లను శనివారం ఎంపిడిఓ ఇందిరమ్మ ఇళ్ల అవగాహన సదస్సులో వెల్లడించారు.ఐతే మండలంలోని ఆయా గ్రామాల కొంత మంది నాయకులు గ్రామ సభ తీర్మానంతో తమ పేర్లు ఇచ్చిన తుది జాబితాలో తమ పేర్లు లేకుండా అధికార పార్టీ నాయకుల పేర్లే ఉంచారని ఎద్దేవాచేశారు.ఇదే విషయమై స్థానిక ఎంపిడిఓ కి ఆయా పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలికేందుకు ఇలాంటి కమిటీలు ఏర్పాటు చేశారన్నారు.ఏకధిపత్యం చెలాయించుకోవడం సబబు కాదని హితవుపలికారు.గ్రామంలోని అన్ని పార్టీల నాయకుల సమన్వయంతో ప్రతి నిరుపేదునికి లబ్ది పొందేలా చేయాలే తప్ప ఇలా ఇతర పార్టీ నాయకులకు కమిటీలో ఎంపిక చేయక మొండి చేయి చూపడం సరికాదన్నారు.అర్హులైన ప్రతి నిరుపేదునికి న్యాయం చేయాలి లేని యెడల ప్రభుత్వంపై తమ తిరుగుబాటు తప్పదన్నారు.

# గర్భిణీలు, శిశువు రెండేళ్ల వరకు పోషకాహారంపై శ్రద్ధ వహించాలి



**ప్రజాపక్షం/వాంకిడి :** గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన మొదటి రోజు నుండి శిశువు రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు సరైన పోషకాహారం తీసుకోవడం అత్యంత ముఖ్యమని పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ తౌఫీక్ స్పష్టం చేశారు. వాంకిడి మండలంలోని ఖేడేగామ్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆయన గర్భిణీ మహిళలకు అవగాహన కల్పించారు. స్థానిక ఆహార పదార్థాలతో అనుబంధ ఆహార వంటకాలను తయారు చేసే విధానాన్ని వివరించడంతో పాటు, 1000 రోజుల ప్రాముఖ్యతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా తౌఫీక్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన తల్లులు, పిల్లల కోసం పోషకాహారం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందగలరని ఆయన సూచించారు. అనంతరం పలువురు చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోషకాహారంపై సరైన అవగాహన కలుగుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు ఇందిరా, రాజకుమారి, వీణ, రత్నమాల, ఉమ, విజయ లక్ష్మి, ఎఎన్ఎం సునీత, ఆశా వర్కర్ మల్కా బాయి పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ జీసస్

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట :** ఏసుక్రీస్తు మానవాళి పాపాల కోసం మరణించి, తిరిగి మూడవ రోజున సమాధిని గెలిచి లేచి, లోకానికి శాంతి మార్గాన్ని చూపించారని తెలుపుతూ, శనివారం లక్షెట్టిపేటలో సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని బేతేలు దర్శన సంఘం చర్చి నుండి ప్రారంభమై, మెయిన్ రోడ్డు మీదుగా ఉత్కూర్ అంబేద్కర్ చౌక్, పాత బస్టాండ్ మీదుగా సిఎస్ఐ చర్చి వరకు కొనసాగింది. ఈ ర్యాలీని పాస్టర్ దుంపల రత్నయ్య జెండా ఊపి ప్రారంభించగా, సిఎస్ఐ పాస్టర్ డేవిడ్ పాల్ ప్రార్థనతో ముగించారు. ర్యాలీలో పాల్గొన్నవారికి తరల్ల విజయ్ కుమార్ టిఫిన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బొద్దు రవి, జోసెఫ్, సేతు, భాస్క ర్, కమలాకర్, సిఎస్ఐ సంఘ పెద్దలు నక్క దేవనందం, మామిడి ప్రసాద్, దార జోసెఫ్, బిల్లమ్ మనోహర్, పాల్స న్, యువకులు, పెద్దలు మరియు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ సెర్మనీ




**ప్రజాపక్షం/ జన్నారం :** మంచిర్యాల జిల్లాలోనే మొట్టమొదటిసారిగా జన్నారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అక్కపెల్లిగూడలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించారు. ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న చిన్నారులకు ఈ వేడుకను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఎన్. విజయకుమార్ విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. కాంప్లెక్స్ సిఆర్‌పి తరాల దయాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంకం కరుణ, పనస మౌనిక, సుదీప, తేజ, శ్రీలత ఈ వేడుకలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు కీర్తిశేషులు నటరాజు, మెడికల్ ఓనర్ దేవరశెట్టి కిషన్ కుమారులు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డ్రెస్‌లను అందజేయడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ బండారి రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల విద్యాధికారి విజయ్ కుమార్ పాఠశాల సిబ్బందిని అభినందించారు.

# జిఓ 317 బాధితుల చలో హైదరాబాద్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిఓ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిఓ 317 జెఏసి జిల్లా అధ్యక్షుడు పృథ్వీ రాజ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పృథ్వీ రాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జిఓ 317 తీసుకొచ్చిన సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు స్థానికత కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఈ విషయాన్ని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చేయకుండా తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పృథ్వీ, వెంకటేష్, సంతోష్, సాయి, సతీష్, శ్రీలేఖ, సౌమ్య, మూర్తి, మల్లేష్ మరియు సతీష్ పాల్గొన్నారు.

# బినామీ ఆరోపణలు నిరాధారం




**ప్రజాపక్షం/ నస్పూర్ :** సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం జరిగిన ఎసిబి దాడుల నేపథ్యంలో డి. దీపక్‌ను ఎస్ఐకి బినామీగా పేర్కొంటూ, ఆయన ద్వారా ఎస్ఐ రూ. 30,000 లంచం తీసుకున్నారన్న ఎసిబి ప్రకటన అవాస్తవమని దీపక్ పేర్కొన్నారు. శనివారం ఆరోపణలు ఎదుర్కొన్న దీపక్ నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియాతో మాట్లాడారు. తనకు ఎస్ఐతో కనీసం పరిచయం కూడా లేదని, ప్రభంజన్ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన దీపక్, ఉద్దేశపూర్వకంగానే తన పేరును ఈ వ్యవహారంలో లాగారని ఆరోపించారు. ఏ ఆధారాలతో తన పేరును ఎసిబి అధికారులు వెల్లడించారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిణామాలను చూస్తుంటే, ఎస్ఐని ఉద్దేశపూర్వకంగానే ట్రాప్ చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని, సమగ్ర విచారణ జరిపి తన పేరును తొలగించాలని, ప్రభంజన్, అతని మిత్రుడు సాయి రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఎసిబి అధికారులను, రామగుండం సిపిని కోరారు.

# నేటి నుండి సార్వత్రిక పరీక్షలు ప్రారంభం..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:సార్వత్రిక పరీక్షల్లో భాగంగా పదవ,ఇంటర్మీడియట్ వ్రాత పరీక్షలు నిర్మల్ జిల్లాలో ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు,ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు,మధ్యాహ్నం రెండున్నర నుండి 5.30 వరకు జరుగుతాయని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షల కోసం జెడ్‌పిహెచ్ ఎస్ కిసాన్ గల్లి బైంసా,ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల నిర్మల్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా నిర్మల్ లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల కొరకు బైంసాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మదిన కాలనీ,నిర్మల్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇదిగాం ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల జమ్మురాజుపేటలో పరీక్ష కేంద్రాలు,ఈ పరీక్షల నిర్వహణ గాను ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెంట్ ను,డిపార్ట్మెంటల్ అధికారులను,సిటింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. పదవ తరగతి పరీక్షకు 660 మంది ఇంటర్మీడియట్ పరీక్షకు 458 మంది విద్యార్థులు హాజరవుతున్నారు.పరీక్ష రాసేవారు.ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోనో పరీక్ష కేంద్రానికి తెకూడదు సిఎస్ తో పాటు ఏ ఒక్కరికి కూడా సెల్ ఫోన్ అనుమతి లేదు.ఏదైనా సందేహాలకు డిఇఓ నిర్మల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల రూమ్ నంబర్ 9059987730ను సంప్రదించాలని సూచించారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26 నుండి మే మూడు వరకు ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించబడతాయి.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి:మంత్రి సీతక్క




ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగ పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీత క్క అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో పంచాయతీ రాజ్,మిషన్ భగీరథ, మహిళా,శిశు సంక్షేమం పై ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న మంత్రికి పోలీసులు గౌరవ వందనం ఇచ్చారు.అనంతరం మహిళా పోలీసులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివాంగి బృందాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.ఇది రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. జిల్లాలోని సమాఖ్య సంఘాలకు,మెప్మాలకు మంజూరైన చెక్కులను మంత్రి,కలెక్టర్ అభిలాష అభినవ్,ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేశారు.బ్యాంకు లింకేజీ, రుణాల మంజూరు,వసూలులో నిర్మల్ జిల్లా ప్రగతిశీలంగా ఉందని మంత్రి ప్రశంసించారు.అనంతరం పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి టెండర్ దశ నుంచే పనులు వేగవంతంగా ప్రారంభించి,వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలన్నారు.ఇప్పటికీ ప్రారంభం కాని పనులకు వెంటనే కొత్త టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు.ఆలస్యం చేస్తున్న గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి పనులు పూర్తి చేయించాల్సిన అవసరం ఉందని సూచించారు.పనులన్నీ నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు.వర్షాకాలం ప్రారంభానికి ముందు అభివృద్ధి పనులను పూర్తిచేయాడం ఇంజనీరింగ్ అధికారుల బాధ్యత అని తెలిపారు.కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు.సాగునీరు చివరి తడి వరకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో త్రాగునీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో అభివృద్ధి,సంక్షేమ పనులను వేగంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.త్రాగునీటి సమస్యలు ఎదురవకుండా ముందస్తు ఏర్పాట్లు చేశామని,సాగునీరు అందించేందుకు కార్యాచరణ, రూపొందించామని తెలిపారు.అనంతరం జిల్లాల వారీగా అభివృద్ధి పనులపై మంత్రి చర్చించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విటల్,పార్లమెంట్ సభ్యులు గోడంన గేష్,తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ రాహుల్‌గాంధీకే దేశ ప్రజల మద్దతు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకే దేశ ప్రజల మద్దతు ఉంటుందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్‌గౌడ్ అన్నారు. ఈడీ ఛార్జీషీట్‌లో అక్రమంగా సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై దాఖలు చేసిన తప్పుడు కేసులకు నిరసనగా శనివారం జాతీయ యూత్ కాంగ్రెస్ పిలుపులో భాగంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నిర్వహించిన హైదరాబాద్‌లోని ఈడి కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్‌గౌడ్‌తో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఈ సందర్భంగా విపుల్‌గౌడ్ మాట్లాడుతూ కక్ష్యసాధింపు చర్యలలో భాగంగానే అక్రమంగా మా అగ్ర నాయకులైన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఈడీతో ఛార్జిషీట్‌లో అక్రమంగా వారి పేర్లను చేర్చారని మండిపడ్డారు. కార్యక్రమంలో అంజినిగౌడ్, అనుపాల్, కిరణ్, చరణ్, దినేష్, సంతోష్, వినోద్ పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం:మంత్రి సితక్క..




ప్రజాపక్షం/బోథ్ ;పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు.శనివారం ఆమె ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో రూ.3 కోట్ల 30 లక్షల సీఆర్ఆర్ నిధులతో నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేదలకు నిత్యం తోడుగా నిలబడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.ధన్నూర్ గ్రామంలతో గల లో లెవల్ బ్రిడ్జి తో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరాని గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పనుల చంటి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ తన దృష్టికి తీసుకు రాగా త్వరలోనే నూతన బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని మాట ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం మంజూరు చేయించినని ఆమె పేర్కొన్నారు.బ్రిడ్జి నిర్మాణాన్ని దగ్గరుండి నాణ్యంగా నిర్మించేలా చూసుకోవాలని ఆమె కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం అందించాలనే దృఢ సంకల్పంతో ఈ పథకాన్ని అమలు పరుస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని,మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు.జొన్న కొనుగోళ్ల విషయాన్ని ఆడే గజేందర్ తమ దృష్టికి తీసుకువచ్చారిన వెంటనే సం బంధిత మంత్రితో మాట్లాడి జొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా చూశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠ్ఠల్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మార్కెట కమిటి చైర్మన్ గంగారెడ్డి,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితునికి ఆర్థిక సహాయం..

ప్రజాపక్షం/నర్సాపూర్ జి:నర్సాపూర్ (జి) మండలంలోని గొల్ల మాడ గ్రామానికి చెందిన గల్ఫ్ బాధితుడు కాసారం జైరాం కు ఆర్థిక సహాయం చేశారు.శనివారం డీఎస్పీ దుబాయ్,జి డబ్లు ఎసిల ప్రతినిధులు కిరణ్ మహారాజ్,నరేందర్ లు పంపిణ ఆర్థిక సహాయాన్ని ధర్మ సమాజ్ పార్టీ,బీసీ ఎస్సీ,ఎస్టీ,జె ఎసి సభ్యు ల చేతుల మీదుగా రూ.15000/ అందజేశారు.ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి,బాధ్యత రాహిత్యం వల్ల ఇబ్బంది పడుతున్నా గల్ఫ్ బాధితులకు డీఎస్పీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ రామగిరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు ,కుల పెద్ద కాసారం భూమన్న,సిహెచ్ శ్రీనివాస్ లక్ష్మ ణ్ లు పాల్గొన్నారు.

# విన్నర్స్ పాఠశాల విద్యార్థులకు బేస్ బాల్ నేషనల్ మీట్‌లో అవకాశం..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :ఢిల్లీలో ఏప్రిల్ 21 నుంచి 27 వరకు జరగనున్న బేస్‌బాల్ నేషనల్ మీట్ కోసం విన్నర్స్ ఒలింపియాడ్ పాఠశాల నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.పదవ తరగతి విద్యార్థిని మనోజ్ఞ,తొమ్మిదవ తరగతి విద్యార్థులు నిహిత్,మన్విత,శ్రీ హర్షిని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభతో మెరిచి జాతీయ స్థాయికి చేరుకున్నారు.వీరి విజయాన్ని పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు.కరస్పాండెంట్ దాసరి రాజు ,చైర్మన్ కొమ్మ ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు కరందే దినేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు సహదేవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది మా పాఠశాల గర్వకారణం విద్యార్థుల కృషి శిక్షణ ఆసక్తి ఫలితంగా ఈ స్థాయికి ఎదిగారు అన్నారు.పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ,ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించేందుకు. కట్టుబడి ఉందని వారు తెలిపారు.ఈ విజయంతో ఇతర విద్యార్థుల్లో నూ క్రీడలపై ఆసక్తి పెరుగుతుందని,భవిష్యత్ తో మరిన్ని ప్రతిభావంతులు జాతీయ స్థాయిలో మెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లపై మండల కార్యాలయంలో సమావేశం..

ప్రజాపక్షం/లోకేశ్వరం:మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో మోతిరాం ఎంపిడిఓవెంకట రమేష్ ఎపిఓజగన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లపై మండల నాయకుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓమాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లపై పంచాయతీ సెక్రెటరీలతో సమావేశం ఏర్పాటు చేసి నిరుపేదలకు అర్హులకు మాత్రమే సెలెక్ట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లలిత భోజన్న నాయకులు సాయా రెడ్డి,గంగయ్య సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :యాసంగి పంటల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్ సమావేశం నిర్వహించారు.జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తిచేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తరుగు పేరిట రైతులకు ఎటువంటి కోతలు పెట్టవద్దని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు.ఈవీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,జిల్లాలో ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.నిర్ణీత సమయానికి జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.ఇటువంటి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలును నిర్వహిస్తునానమన్నారు.ఈ వీడియో కన్ఫరెన్స్ మంచిర్యాల జిల్లా కుమార్ దీపక్,సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్,ఆర్డీఓ కోమల్ రెడ్డి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణిలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/తిర్యాణి :** తిర్యాణి మండలంలోని గంభీరావుపేట గ్రామంలో తిర్యాణి పశువైద్య శాల ఆధ్వర్యంలో శనివారం గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ఎస్. సాగర్ మాట్లాడుతూ పశువులకు ఎటు వంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యశాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. అనంతరం 219 ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట్ మాజీ సర్పంచ్ ముత్యం రాజయ్య, వైద్య సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఆరు సెల్‌ఫోన్‌లు అప్పగింత



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** సిఇఐఆర్ టెక్నాలజీ ద్వారా రికవరీ చేసిన ఆరు సెల్‌ఫోన్‌లను శుక్రవారం బాధితులకు అప్పగించినట్లు కాగజ్‌నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ పల్నాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. కాగజ్‌నగర్‌కు చెందిన సాంబయ్య, రిజ్వాన్, వంశీ, అఖిల్ బాబా, విజయ, నిర్మల తమ సెల్‌ఫోన్‌లు పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేశారు. పోలీస్ కానిస్టేబుల్ రాజు, నాగరాజు సహాయంతో వాటిని రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని సిఐ తెలిపారు. అనంతరం సిఐ పల్నాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా ఆందోళన చెందకుండా త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ పోయిన వెంటనే పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే, సెల్‌ఫోన్‌లో ఉన్న సమాచారం దుర్వినియోగం కాకుండా సెల్‌ఫోన్ బ్లాక్ అవుతుందని, పోగొట్టుకున్న ఫోన్‌ను త్వరితగతిన రికవరీ చేయడం జరుగుతుందని వివరించారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు ఎవరైనా సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సిందిగా సిఐ సూచించారు.

## జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రబీ జొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని పిఏసిఎస్ చైర్మన్ సబ్బె కిషోర్ సింగ్, తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుకి పరిమితులు విధించకుండా పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో భూభారతి అవగాహన సదస్సులు విజయవంతం..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి,నాగపూర్ గ్రామాల్లో తహసీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో భూభారతి కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరిధరులు సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భూముల పరంగా రైతులకు ఉన్న సమస్యలు,హక్కుల వివరాలు,భూభారతి చట్టం ద్వారా లభించే లబ్ధుల గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న భూభారతి చట్టం పేదలకు ఎంతో మేలు చేస్తుందని అధికారులు తెలిపారు.రైతులకు స్పష్టమైన భూ హక్కులను కల్పించి,భూ సంబంధిత వివాదాలను నివారించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయుక్తమవుతుందన్నారు.ఈ సమావేశాల్లో మండల రెవెన్యూ సీనియర్,అసిస్టెంట్ అరవింద్,స్వప్న,రాకేష్,శేఖన్న,శ్రీకాంత్ ,రాజలింగు,అసిస్టెంట్ అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.రైతుల నుండి వచ్చిన ప్రశ్నలకు సిబ్బంది సమాధానాలు ఇచ్చారు.ఈ అవగాహణ కార్యక్రమం రైతుల్లో చైతన్యం తీసుకొచ్చిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

### స్వరూపిణి నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సక్సెస్ మీట్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** స్వరూపిని నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సక్సెస్ మీట్ 2025 లోను శుక్రవారం రాత్రి పట్టణంలోని హోటల్ మానస ఇన్ లో నిర్వహించినట్లు నవ్య వినయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏ.ఎస్.పి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ చిన్నారులు 54 మంది గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.నాట్య గురువు డాక్టర్ నవ్య వినయ్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 24న హైదరాబాదులో ని గచ్చిబౌలి జీఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించిన భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి,మహాబృంద నాట్యంలో పాల్గొన్న చిన్నారులకు గిన్నిస్ బుక్ లో చోటులభించింది వీరికి 18 నెలల తర్వాత సర్టిఫికెట్లు,మెడల్ రావడం జరిగింది.అని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా లేబర్ ఆఫీసర్ ముత్యం రెడ్డి,మానసిక వైద్యనిపుణులు అల్లాడి, సురేష్, ఉమెన్ రైట్స్ చైర్ పర్సన్ అనీషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు పతంజలి యోగా ఆధ్వర్యంలో మట్టి స్నానం



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎండ కాలం సందర్భంగా చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని, అలాగే సోరియసిస్ వంటి దీర్ఘకాలిక, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మట్టిస్నానం ఆచరిస్తే చర్మంపై సూక్ష్మ రంధ్రాలు పరిశుభ్రమై చర్మ వ్యాధులు నయమవుతాయని పతంజలి యోగ శిక్షకులు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ బోటింగ్ పాయింట్ వద్ద పతంజలి యోగ గురువు ప్రభాకర్ ఆధ్వర్యంలో నేడు (మడ్ బాత్) మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించనున్న ట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో చర్మ సమస్యలు తలెత్తుతాయని, అలాగే దీర్ఘకాలిక చర్మ సంబంధించిన వ్యాధులు బాధపెడుతున్నా మట్టిస్నానం ద్వారా చర్మ రోగాలు నివారించుకోవచ్చని వారు తెలిపారు. చర్మ వ్యాధుల నుంచి కాపాడుకోవాలనుకునే వారు వన మూలికలతో కూడిన మట్టిని శరీరానికి అంతటా రాసుకొని రెండు గంటల పాటు ఎండలో నిలబడి ఈ మట్టి స్నానం ఆచరించాలని వారు పేర్కొన్నారు. దీంతో శరీరం మంచి కాంతివంతంగా తయారవ్వడమే కాకుండా చర్మ వ్యాధులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులను సత్కరించిన ట్రస్మ సభ్యులు



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ ట్రస్మా అసోసియేషన్ సభ్యులుగా ఉండి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన శ్యామ్ గౌడ్, మహేందర్‌లను శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ ట్రస్మాసభ్యులుగా ఉండి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఎంతో అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యక్షుడుపాశం రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు సాయిలు, ఫాల్గున్, షేక్, లడ్డు, యాదగిరి, జగన్, గణేష్, కిరణ్, సంతోష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఇంటరాక్షన్ ఆఫ్ గర్ల్స్ స్టూడెంట్స్ విత్ రోల్ మోడల్ విత్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులతో మాట్లాడుతూ ఉన్నత విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, బాలికలకు ఉన్నత విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ పూర్తి చేసిన ఆకాంక్షకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ జన్నారం :** జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గంజెల జమున, శంకర్ దంపతుల కుమార్తె గంజెల ఆకాంక్ష నేత ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని స్వగ్రామానికి తిరిగి రావడంతో గ్రామ పంచాయతీలో ఘనంగా సన్మానించారు. తిమ్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాంక్ష తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిందని కొనియాడారు. పుట్టిన ఊరికి సేవ చేయాలని ఆమెకు సూచించారు. గ్రామంలోని యువత డాక్టర్ ఆకాంక్ష నేతను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ లావణ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రదీప్, మాజీ వార్డ్ సభ్యులు రాజన్న, చంద్రయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ చిన్నారులకు హెడ్ సొసైటీ చేయూత

### ఆర్థిక సహాయం అందించిన జాదవ్ శ్రీకాంత్

**ప్రజాపక్షం /జైనూర్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలం రాఘాపూర్‌కు చెందిన సోయం మంతు ఇటీవల వడదెబ్బతో మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారిన విషయం తెలుసుకున్న హెడ్ సొసైటీ ఫౌండర్ జాదవ్ శ్రీకాంత్, ఉష దంపతులు వెంటనే స్పందించారు. రాఘాపూర్‌కు వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి అనాథ చిన్నారులను ఓదార్చారు. తమ వంతు సహాయంగా ఒక్కో చిన్నారికి 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా ఆ ఇద్దరు అనాథ పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జాదవ్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘాపూర్ మాజీ సర్పంచ్ కోవ నాందేవ్, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలి...

### యంగ్ సైటిస్ట్ అవార్డు గ్రహీత సాహెబ్ రావు..

**ప్రజాపక్షం/కంటాల :** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివిన పుడే లక్ష్యాన్ని చేరుకుంటారని యంగ సైటిస్ట్ విన్నర్ అవార్డు గ్రహీత డాక్టర్ సాహెబ్ రావు అన్నారు.శనివారం కుంటాల మండలం కేంద్రంలో ని మోడల్ స్కూల్ లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం,విద్యా నైపుణ్యాలు,పోటీ పరీక్షలు,తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ఎంచుకునే సబ్జెక్ట్,పరీక్ష రాసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు.స్టడీస్కిల్స్ తదితర అంశాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్ కుమార్,టీచర్లు,విదాయర్థులు పాల్గొన్నారు.

## అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆర్మూర్ మునిసిపల్ అధికారులపై ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ కేంద్రంలోని నాలుగో వార్డు 24వ వార్డులో అదనపు కలెక్టర్ అంకిత్ మునిసిపల్ కమిషనర్ రాజు ఇతర అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. అలాగే పెర్కిట్ చెరువు పై మినీ ట్యాంక్ బండ్ పరిశీలించారు. ట్యాంక్ బండ్‌పై కరెంటు స్తంభాలు ఇతర వస్తువులు చోరీకి గురికావడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవు

### బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతాల నుంచి టిప్పర్ లారీలలో తరలిస్తున్న ఇసుక అక్రమంగా రవాణా చేపడితే చర్యలు తప్పవని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఇసుక వ్యాపారులను హెచ్చరించారు. ఇసుక రవాణా చేపడుతున్న టిప్పర్ లారీ డ్రైవర్లను ఆపి పరిమిషన్ వే బిల్లులను పరిశీలించారు.

## వివాహిత అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన బోయినపల్లి పావని అనే వివాహిత కనబడటం లేదంటూ కుటుంబీకులు శనివారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపిన వివరాల మేరకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన 24సంవత్సరాల బోయినపల్లి పావని ఈ నెల 18 నుంచి కనబడటం లేదని భర్త కృష్ణమాచార్యులు ఫిర్యాదు చేశారన్నారు. యువతీ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంబం శివారులో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం.. కాయిల్స్ చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ట్రాన్స్ ఫార్మర్‌లను ధ్వంసం చేసి అందులోని విలువైన రాగిని, ఆయిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడుతున్నారు. తాజాగా ఎడపల్లి మండలంలోని అంబం గ్రామ శివారులో ఆశ నగర్ వద్ద ఒక ట్రాన్స్ ఫార్మర్ ను ధ్వంసం చేసి విలువైన ఆయిల్ ను కాపర్ ను ఎత్తుకెళ్లారు. ఎడపల్లి మండలంలో గత కొద్ది కాలంగా పదుల సంఖ్యలో ట్రాన్స్ ఫార్మర్లను దొంగలు ఇలా రాగి కాయిల్స్, ఆయిల్ చోరి చేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / మాక్లూర్ :** మాక్లూర్ మండల కేంద్రంలోని గుంజిలి, చిక్లి మాక్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి ఆదేశానుసారం సిఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి ప్రకాస్, ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ భూరోల్ల అశోక్, నాయకులు భరత్, ప్రవీణ్, చిన్నారెడ్డి, షబ్బీర్, ఎండి ఇస్మాయిల్, శ్రీనివాస్, భోజన్న, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'భూభారతి చ్టటం' అవగాహన సదస్సులో కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** భూసంబంధిత సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ రైతుల భూములకు పూర్తి భరోసా కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం తెచ్చిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. భూభారతి 2025 పై శనివారం వర్ని, రుద్రూర్ రైతువేదికలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములకు సంబంధించి ఏవైనా వివాదాలుంటే వాటిని తొలగించి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చ్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ధరణి ఫోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని సూచించారు. ధరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డులలో వాటిని నమోదు చేయటం జరుగుతుందన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదన్నారు. ధరణిలో సవరణకు సమస్యల పరిష్కారానికి కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని గుర్తు చేశారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. భూభారతి చట్టంలో ఇంకా ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై రైతులు సలహాలు సూచనలు చేయవచ్చని సూచించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## లక్ష్యానికనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో నిర్ధేశిత లక్ష్యానికనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్.చౌహాన్‌తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిపై కలెక్టర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ధేశించుకుని కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 40 శాతం మేర 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించటం జరిగిందని తెలిపారు. ఇందులో సింహాభాగం 3.12 లక్షల మెట్రిక్ టన్నులు సన్నధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం కేవలం 12 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈసారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, డీఆర్‌డీఓ సాయ గౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అందాల పోటీలను రద్దు చేయాలి




**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :** స్త్రీల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దుచేయాలని అందంగా ఉంటే మహిళల్లో ఆత్మవిశ్వాసం, గుర్తింపు వస్తాయని అదే వ్యక్తిత్వమని అందాల పోటీల్లో ప్రచారం చేయడం స్త్రీ జాతికి అవమానకరమని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంధ్యారాణి అన్నారు. శనివారం నిజామాబాద్, కోటగల్లిలోని ఎన్ఆర్ భవన్‌లో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలన్న డిమాండ్‌తో మహిళ, విద్యార్థి, యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి అవసరం లేనటువంటి అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయుటకై కలిసికట్టుగా తెలంగాణ ప్రజానీకం ముందుండాలని కోరారు. కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, స్త్రీ విముక్తి మహిళా సంఘం నాయకులు పోసాని, అనసూయ, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు , ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ట్రేడ్ యూనియన్ నాయకులు శివరాజు, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కర్క గణేష్, జన్నారపు రాజేశ్వర్, సతీష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ వ్యతిరేక విడిసిలను నిషేధించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాజ్యాంగ వ్యతిరేక వీడీసీలను నిషేధించాలని కల్లు గీత కార్మిక సంఘం నాయకులు కోయేడి నర్సింలు అన్నారు. శనివారం కల్లు గీత కార్మిక సంఘం పక్షాన ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్ది వెంకట్రాములు అధ్యక్షత వహించగా వివిధ ప్రజాసంఘాల రాజకీయ పార్టీల నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, ప్రభాకర్, సుధాకర్, విఠల్‌గౌడ్, రామరావు, రమేష్‌బాబు, నూర్జహాన్, బాస రాజేశ్వర్ పాల్గొని మాట్లాడారు. తాళ్లరాంపూర్‌లో గౌడ గీతకుటుంబాలను వీడీసీలు సాంఘీక బహిష్కరణ, మహిళలను గుడిలోకి రానివ్వకుండా అవమానపర్చటం ఈతవనాన్ని తగలబెట్టడం లాంటి అటవీక, అనాగరిక చర్యలకు పూనుకున్న వీడీసీలను నిషేధించాలని బాధ్యులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామాల్లో వివిధ వృత్తులపై ఆధారపడి జీవించే బడుగు, బలహీన వర్గాలపై వీడీసీల ఆగడాలు అరాచకాలు మితిమీరిపోతున్నాయని, గ్రామపంచాయతీలు కాకుండా గ్రామాభివృద్ధి కమిటీలే అక్కడ వారు చెప్పిందే శాసనంలా చలామణి అవుతున్నారన్నారు. వీడీసీలను పోలీసులు ప్రభుత్వం పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వీడీసీలను రద్దు చేయాలని బాధ్యులను అరెస్ట్ చేయాలని ఈతవనం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేకుంటే తాళ్లరాంపూర్ పోరాటాన్ని ఉద్రిక్తం చేస్తామన్నారు. 25న ఛలో తాళ్లరాంపూర్ పేరుతో ఆర్మూర్ ఆర్డీఓ ఆఫీస్ ఎదు మహాధర్నా కార్యక్రమాన్ని అన్ని కులసంఘాలు జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో శంకర్, రవీందర్, ధర్మేందర్, సాయికుమార్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కృషి : జాకో కో చైర్మన్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కోచైర్మన్ నర్సయ్య అన్నారు. శనివారం గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ల తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కోచైర్మన్, జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు నర్సయ్య ఎంపికైన సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారికార్యాలయంలో సమావేశం జరిగింది., జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్‌తో పాటు ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షులు చిన్నయ్య, ఉపాధ్యక్షులు బుద్ధిరాజ్, ప్రధాన కార్యదర్శి చంద్రవిఠల్, శ్రీనాథ్, రజియుద్దీన్ అస్లాం, నారాయణ, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం ఉపాధ్యక్షులు జాఫర్, ప్రధాన కార్యదర్శి నారంనలు సన్మానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్‌బాబు,శంకర్‌లు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా 1450వ ర్యాంకుతో వెక్టార్ హవా !

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జెఇఇఏప్రిల్ 2025 ఫలితాలలో వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుత విజయాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ మధుసూదన్ జోషి తెలిపారు. మామిడి నిశాంత్‌రెడ్డి ఆల్ ఇండియా 1450వ ర్యాంకు (99.26 శాతం) సాధించి ఇందూరుకు ఘనకీర్తిని తెచ్చి పెట్టారని, అదేవిధంగా వినాయక్ జోషి (96.68 శాతం) తో ఆల్ ఇండియా 7054వ ర్యాంకును సాధించాడని, చంద్రవదన్‌రెడ్డి (96.38శాతం)తో ఆల్ ఇండియా 7696వ ర్యాంకును సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఓపెన్ క్యాటగిరి ఓబీసీ క్యాటగిరి, ఈడబ్ల్యుస్ క్యాటగిరి, ఎస్సీ, ఎస్టీ కేటగిరిలలో జెఈఈ అడ్వాన్స్‌డ్‌కు 25 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎంపికైన విద్యార్థులను వెక్టార్ కళాశాల చైర్మన్ మధుసూదన్‌జోషి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సంతోష్, గజానంద్, కార్తీక్ విద్యార్థులను అభినందించారు.

## టియుఎఫ్ఐడిసి సాయం.. పట్టణానికి సోయగం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టియుఎఫ్ఐడిసి) ద్వారా పట్టణీకరణ, మినీ ట్యాంక్ బండ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి మేరకు భారీగా రూ. 50 కోట్ల 82 లక్షల నిధులను జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డిల సహకారంతో సిఎం రేవంత్ రెడ్డితో ఆర్మూర్ అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడి మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రద్దయిన తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టియుఎఫ్ఐడిసి) నిదుల గూర్చి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని వెంటనే వారు స్పందించి అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. గత నవంబర్ నెలలో ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నిదుల కోసం సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్టు ఆయన తెలిపారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన పెద్దలకు, సిఎం రేవంత్‌రెడ్డికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్ లో నేడు నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాష్ట్ర సమితి రజతోత్సవ మహాసభ ఈ నెల 27వ తేదిన వరంగల్ ఎల్కతుర్తిలో జరుగుతున్న సందర్భంగా సన్నాహక సమావేశం నేడు ఉదయం పది గంటలకు అప్నా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొంటున్నట్లు తెలిపారు. బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.